## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్దిదారుల జాబితాలు
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- మంత్రి పొంగులేటి

5



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 18 జనవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మిగతా 2లో..





## ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్
## నూతన కమిటీ ఏకగ్రీవం

4



పెద్ద కర్మ



మా తండ్రి గారైన
కీ॥శే॥ శ్రీ మారెడ్డి వెంకట నర్సయ్య గారు
తేది: 10-01-2025 శుక్రవారం (ముక్కోటి ఏకాదశి) నాడు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 20-01-2025 సోమవారం రోజున వారి పెద్దకర్మ జరుపబడును కావున తామెల్లరూ విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మా యొక్క మనవి.
కార్యస్థలం
హరిత గార్డెన్స్, ఖమ్మం - ఇల్లందు రోడ్, ఖమ్మం
సమయం : ఉదయం 11.45 ని॥లకు
ఇట్లు
భార్య: కీ॥శే॥ రాధమ్మ గారు
కుమారులు - కోడల్లు : సీతారామయ్య - మాధురి, నాగేశ్వరరావు - ఉమ మహేశ్వరి, వీరయ్య - సుధారాణి, మనవలు, మనవరాళ్ళు మరియు కుటుంబ సభ్యులు
ఇంటి నెం.15-13-82, opp.టిడిపి ఆఫీసు,బ్యాంక్ కాలని, ఖమ్మం.

## నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు
- దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

3



## తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ :మాజీ ఎంపీ నామ

- ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్



4

# వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల

## అగ్ని ప్రమాద బాధ్యత కుటుంబానికి బాసటగా నిలిసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

మండల పరిధి డి .కొత్తగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నిరుపేద ఆదివాసి గిరిజనుడు కారం చెంచయ్య ఇల్లు పూర్తిగా కాలిపోయి సర్వసం అగ్ని ప్రమాదంలో దగ్ధమై ఆ కుటుంబం నిరశ్రాయులుగా మిగలారు. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదం సంబంధించిన పరిస్థితిని కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పండించిన ధాన్యం, పత్తి మొత్తం ఈ అగ్నిప్రమాదంలో దగ్ధమైనట్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినట్లు వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ క్లబ్ సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయంతో భాదితులకు నిత్యవసర సరుకులు ఇంటి సామగ్రి నగదును అందజేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి వెంకట రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎస్. తిరుపతి తోట రమేష్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం గోదావరి లంక భూములను సర్వే నిర్వహించిన దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో పంటలు సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు రైతు భరోసా నగదు అందించనుంది. దీనికి సంబంధించి మండలంలో సాగులో ఉన్న వ్యవసాయ భూమి, వ్యవసాయానికి ఆమోదయోగ్యం కానీ భూములను గుర్తించడానికి రెవెన్యూ అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం దుమ్ముగూడెం గ్రామ సమీపంలో గల గోదావరి నది మధ్య లంకలో గల భూములను దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ రెవెన్యూ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది తో కలిసి పడవ మీద వెళ్లి ఆ భూములను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం రెవిన్యూ గ్రామము సున్నం బట్టి రెవెన్యూ గ్రామం ( లంక ప్రదేశం ) సర్వే నెం(3)లో సుమారు 17.30ం 20.00 మొత్తం (37)ఎకరములు భూమి వర్యవసాయ యోగ్యము కానీ భూమిగా ( రాళ్ల గుట్టలతో నిండిన భూమిగా )గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాలాజీ సిబ్బంది పాల్గొన్నారు

(మొదటిపేజీ తరువాయి..)

మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని, కష్టపడి, మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని, ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని, స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్



అభివృద్ధి చేపట్టామని, గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్‌ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు 2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, 1977లో 546 ఎకరాలకు అర్బన్ పార్క్ నోటిఫికేషన్ జరిగిందని అనంతరం భూ పోరాటంలో భాగంగా చాలా వరకు భూమి కోల్పోయామని, 2016లో మంత్రివర్యుల హయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాయింట్ సర్వే చేసి, దాదాపు 250 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.గత సంవత్సరం నుంచి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేస్తూ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నుంచి 3 కోట్లు మంజూరు చేసి ఇక్కడ బోటింగ్, సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోటి 28 లక్షల హరిత నిధి నుంచి పార్కుకు మంజూరు అయ్యాయని, ఇక్కడ జింకల పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారంలో 5 నుంచి 6 పాఠశాలల నుంచి విద్యార్థులు సందర్శనకు వస్తున్నారని అన్నారు. గతంలో నెలకు 50 నుంచి 60 వేల ఆదాయం వస్తే ప్రస్తుతం నెలకు 2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. పార్క్ వద్ద సోలార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, యోగా షెడ్ వద్ద కూడా రూఫ్ పై సోలార్ ప్యానేల్ ఏర్పాటు చేశామని అన్నారు.పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నివారణ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్.వి.కే.యం. పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాల, బల్లేపల్లి కు చెందిన విద్యార్థులు టి. సత్యసాయి, సిహెచ్. యశ్వంత్ లు ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సబ్ తీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ స్మార్ట్ కమ్యూనికేషన్ టైటిల్ తో ప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా విద్యార్థులను, ప్రాజెక్టు గైడ్ టీచరు కే. రోషయ్య లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లో అభినందించారు. ఈనెల 21 నుంచి 25 వరకు పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి లను జిల్లా కలెక్టర్, డీఈఓ సోమశేఖరశర్మ లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులను జాతీయస్థాయిలో అందించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ నిర్మూలించడానికి భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు.

## ఔషధి పోర్టల్‌ను సక్రమంగా నిర్వహించాలి




- **ట్రైనీ కలెక్టర్**

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**



జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఐ డి ఓ సి నందు ఫార్మాసిస్ట్ ల వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ నకు ముఖ్య అతిధిగా ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ హాజరై మాట్లాడుతూ... మందుల నిలవలు, సరఫరా లు %వ% ఔషది పోర్టల్ లో అప్ డేట్ చేసి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లు జిల్లా లో అన్ని ఆసుపత్రిలలో సరిపడా మందులను నిలువ ఉంచి రోగులకు సరిపడా మాత్రలను అందించి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకట రమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు
- దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయనగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్. నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్బి కాలని చర్చి వరకు జయనగర్ కాలనీలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఖానాపురం, బల్లెపల్లి, బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని, ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు, పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట



ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుం దని, తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుండి రేషన్ కార్డుల క్రింద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మన జిల్లాలో లక్ష టన్నులు అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నూతన వైద్య కళాశాల జిల్లాకు రావడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే మన పి.హెచ్.సి. లు, ఏరియా ఆసుపత్రిలను మంత్రి చొరవ వల్ల అభివృద్ధి చేసుకుంటూ పోతున్నామని అన్నారు. విద్యా రంగంలో మన పిల్లలు అద్భుతంగా ఎదగాలనే ఆకాంక్షతో జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రవేశ పెట్టామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన మౌళిక వసతులు కల్పించుకుంటూ పోతున్నామని అన్నారు. జిల్లాలో 575 కోట్ల రూపాయలతో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 160 కోట్ల బోనస్ ఇచ్చామని అన్నారు. భక్త రామదాసు, నాగార్జున సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద సాగు సజావుగా అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధు లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలనా దక్షత నేటికీ ఆదర్శం: ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణ దేవరాయలు అని,ఆయన పరిపాలనా దక్షత నేటికీ ఆదర్శనీయమని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కొనియాడారు.శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా మున్నూరుకాపు సంక్షేమ సంఘం అడహక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి కృష్ణ అతిధి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి కి ఎన లేని సేవ చేసిన వ్యక్తి శ్రీ కృష్ణ దేవరాయలు అని పేర్కొన్నారు.ఆయన పరిపాలనా దక్షుడని తెలిపారు. రాయల వారి పరిపాలనా ఆదర్శ నీయమని వెల్లడించారు.రాయల వారి పెద్ద విగ్రహాన్ని ఖమ్మం లో ఏర్పాటు చేయాలి అని కోరారు.ఆయన స్పూర్తి తో మున్నూరు కాపులు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు కొత్తా సీతారాములు ,శ్రీ హరి,నాసరయ్య, నరేందర్ రాపర్తి రాజా,మాటేటి రవి , నరేష్ మోహన్ నాయుడు,జీవీవీఎల్, తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర వెంకటేశ్వర్లు ఆశయ సాధనకు కృషి చేయాలి : సీపీఎం

### మాజీ సర్పంచ్ బుర్ర స్తూపావిష్కరణ...

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

గుర్రాలపాడు గ్రామ మొదటి సర్పంచ్,సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకుడు బుర్ర వెంకటేశ్వర్లు ఆశయ సాధన కు గుర్రాలపాడు యువతీ,యువకులు కృషి చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు అన్నారు.మండలంలోని గుర్రాలపాడు గ్రామంలో బుర్ర వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నిర్మించిన స్తూపాన్ని సీపీఎం నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు శు క్రవారం ఆవిష్కరించి,పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పొన్నెకంటి సంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ.... గుర్రాలపాడు గ్రామం ఏర్పడ్డాక గ్రామానికి మొట్టమొదటి సర్పంచ్ గా పనిచేసిన చరిత్ర వెంకటేశ్వర్లుకు ఉందన్నారు. గ్రామంలో, మండలంలో సీపీఎం నిర్వహించిన అనేక పోరాటాలలో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.వెంకటేశ్వర్లు ప్రతి ఒక్కరితో స్నేహంగా ఉంటూ అజాతశత్రువుగా మెలిగాడని గుర్తు చేసుకున్నారు.వెంకటేశ్వర్లు కుటుంబానికి




సీపీఎం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,డివిజన్ కమిటీ సభ్యులు పెండ్యాల సుమతి,నందిగామ కృష్ణ,మండల నాయకులు ఏటుకూరు ప్రసాద్ రావు,తోట పెద్ద వెంకటరెడ్డి, పొన్నం వెంకటరమణ,దొడ్డ వెంకటప్పయ్య, మడిపల్లి వెంకన్న,కొర్ని వెంకయ్య,దొడ్డ చంద్రయ్య, దొడ్డ వెంకన్న,దొడ్డ శ్రీనివాసరావు, టేకుమట్ల సీతమ్మ,జాలా రామయ్య, నాగేశ్వరరావు, రాజశేఖర్,దోనోజు లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ బొల్లం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు కొర్ని సీతారాములు,బుర్ర వెంకటేశ్వర్లు సతీమణి నాగమణి,కుమారులు అశోక్,సాయి,కుమార్తె పండగ భవానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తన సన్నిహితులు విష్ణుమూర్తికి పరామర్శ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన తన సన్నిహితులు బత్తినీడి ఆది విష్ణుమూర్తిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు.అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విష్ణుమూర్తిని ఎంపీ రవిచంద్ర తన సమీప బంధువు ఆకుల రాజయ్య, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,చెరుకూరి శేషగిరిరావు, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శుక్రవారం పరామర్శించి,ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి కుమారుడు దీపక్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే, ఎంపీ రవిచంద్ర నిమ్స్ డైరెక్టర్ ఎన్.బీరప్ప తదితర డాక్టర్లతో సమావేశమై విష్ణుమూర్తి ఆరోగ్య పరిస్థితి,అందుతున్న సేవల గురించి చర్చించారు,మరింత మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు.

## తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ :మాజీ ఎంపీ నామ

- ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, దివంగత మాజీ సీఎం తెలుగు ప్రజల ఆరాధ్య నటులు పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కళ రంగం, ప్రజలకు, రాజకీయ రంగానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఒక ప్రకటన విడుదల చేసారు. తెలుగు చలనచిత్ర రంగానికి, ప్రజా జీవితానికి, రాజకీయ రంగానికి చేసిన కృషితో పాటు విశ్వమంతటా తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచిన ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. ఈ విషయమై 17వ లోక్ సభ లో తాను పార్లమెంట్ లో ప్రస్తావించడం జరిగిందని ఎన్టీఆర్ కు భారత రత్న ఇస్తే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారిని గౌరవించినట్లు అవుతుందని నామ తెలిపారు. తనకు ఎన్టీఆర్ అంటే అమితమైన అభిమానం గౌరవం ఉందని నాడు ఎంపీ గా ఎన్నిక కాక ముందు నుండే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో ఎన్టీఆర్ & నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ పొలిట్ బ్యూరొ సభ్యునిగా, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటులో తాను పాలుపంచుకో వడంతో పాటు, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో మొదటి సారి 15వ లోక్ సభకు ఎన్నిక అయిన ప్పుడు నాడు పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చేసిన పోరాటంలో సఫలీకృతం అయ్యాను అని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరహార దీక్షకు మద్దతు..

- రైతులు క్యాండిల్ ర్యాలీ: బొంతు రాంబాబు



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

వ్యవసాయోత్పత్తులకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ గత 52 రోజులు నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చిన్న మునగాల రైతులు గ్రామం లో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చింత నిప్పు నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూనరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రోజు రోజుకు రైతులను మరింత సంక్షోభం లోకి నెట్టుతుంది అన్నారు. జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీలో 111 మంది రైతులు ఆమరణ దీక్ష చేస్తున్నారు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వైఖరి వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు తగ్గడం జరుగుతుంది అని అన్నారు.నాలుగు సంవత్సరాల క్రితం 2020-21 వ్యవసాయ సీజన్ లో బహిరంగ మార్కెట్ లో పత్తి క్వింటాలుకు 12 వేల రూపాయలు ఉంటే గడిచిన మూడు వరస సీజన్లో 7 వేల రూపాయలు మిచ్చి ధర రైతులకు రావడం లేదు అన్నారు. 2021-22 సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు 24000 ధర ఉంటే ఈ సీజన్ లో 15 వేల రూపాయలు ధర రావడం లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ మిర్చి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, రైతు సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం తప్ప వేరే మార్గం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు చెరుకు మల్లి మోహన్ రావు, చెరకు మల్లి పురుషోత్తం, కంపాసాటి కృష్ణ, పులి నరసింహారావు, కొప్పుల మధు, తాతా నగేష్, తాతా శేషయ్య,ఇల్లందుల శేషయ్య, రవి, శ్రీనివాసరావు,దానేష్ రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవం









**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సతీష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకులు టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు మరియు ఖమ్మం జిల్లా టి ఎన్ జీవో అడహక్ కమిటీ కన్వీనర్ టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు, సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ కార్యాలయం లో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ కస్తూరి వెంకట్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్ %డ% కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్య గంగవరపు బాలకృష్ణ, జడ్, ఎస్.జైపాల్ విజయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంల వణ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి మరియు వారికార్యదర్శి ఎండి ఫస్యుద్దిన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు, ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు వైరా యూనిట్ అద్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి.జె.ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి పి.ఆర్.టి.యు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్షులు నాగిరెడ్డి, ఎస్, విజయ్ ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్, ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామినేని భవాని మొదలగువారు అభినందనలు తెలియజేసారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలు
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్



సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రిగారు సిఎస్ గారికి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం...

- కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కరరెడ్డి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలోప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కరరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్మికశాఖ కార్యాలయంలో భీఫార్మసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని ఈడబోయిన ఇందు కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవై వేల రూపాయల



చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ పరిశపుల్లయ్య తో కలసి కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కరరెడ్డి అందజేశారు. ఖమ్మం నగరంలోని పాండురంగాపురం ప్రాంతానికి చెందిన ఈడబోయిన వెంకన్న, అంజమ్మ రోజు కూలీతో జీవిస్తుండగా, చిన్న కుమార్తె అయిన ఇందు ఖమ్మం లోని ప్రైవేట్ కళాశాలలో భీఫార్మసీ చదివించటానికి ఆర్థికంగా సతమతమౌతున్నారు. ఈ విషయాన్ని ప్రాంతానికి చెందిన పెన్షనర్ స్వర్గం పుల్లయ్య విద్యార్థిని ఇందు కు ఆర్థిక చేయూత అందించమని చేసిన అభ్యర్ధన మేరకు చేయూత అందించినట్లు పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నతవిద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణ తో పూర్తిచేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని విజయభాస్కరరెడ్డి కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపుమధు,గొండేలమురళీకృష్ణ , పెన్షనర్లు పుల్లయ్య, రామకృష్ణారావు విద్యార్థిని తల్లి ఈడబోయిన అంజమ్మ పాల్గొన్నారు.

# ఛలో మానుకోట..



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ-యాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది. 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావే శలలో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది. అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేక ంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , పగడాల నరేందర్ , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ రెడ్డి , కామని అనంతలక్ష్మి , స్వరూప రెడ్డి , ధనలక్ష్మి , జయ , పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శక్తివంతమైన ఉద్యమాలకు, రైతులు సిద్ధం కావాలి దొండపాటి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కార్పొరేట్ శక్తులు నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు శక్తివంతమైన ఉద్యమాలకు రైతులు సమయత్వం కావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు శుక్రవారం రాందాస్, అధ్యక్షతన జరిగిన బోడియ తండ రైతు సంఘం శాఖ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు 75% శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్న దేశంలో పరిపాలించే పరిపాలకులు వ్యవసాయ రంగానికి 50 శాతం నిధులు కేటాయించడంలో పక్షపాతం చూపించడం వల్ల వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నది అని వారు ఆరోపించారు ప్రభుత్వాలువ్యవసాయరంగాన్ని కాపాడకపోతే దేశంలో ఆహార ఉత్పత్తులు తగ్గే ప్రమాదం ఉందని వారు తెలిపారు రైతులను రాజకీయాల చుట్టూ తిప్పుకుంటూ అధికారాల కోసం ఆర్భాటాలు తప్ప రైతులకు పాలకులు వరగబెట్టిందేమీ లేదని వారు రైతు సమస్యల కోసం నిరంతరం పోరాడే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు తనికెళ్ళ రెవిన్యూ పరిధిలో ఉన్న బోడతండ గ్రామానికి చెందిన వీధుల చెరువును బోడియా తండ గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకోవాలని పంట పొలాల పోయే రహదారులు అభివృద్ధి చేయాలని సాగర్ జలాలతో వీధులు జరుగును నింపుటకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ మహాసభలో వడిత వీరన్న ధరావత్ రవి బానోతు వెంకన్న జర్పుల భీమ్లా హనుమ తేజావత్ రవి తావు రాందాస్ తదితరులు పాల్గొన్నారు. రైతు సంఘం బోడియ తండా గ్రామ అధ్యక్షుడిగా ధరావత్ రవి ప్రధాన కార్యదర్శిగా వడిత విరన్న తోపాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులను మహాసభ ఎన్నుకున్నది.

## కారణ జన్ముడు ఎన్టీఆర్...

**(రచయిత, మందడపు సుధాకర్)**

సినీరంగంలో ముందు తరాలకు గుర్తుండేలా శ్రీ కృష్ణుడు రాముడు పలు దేవతల పాత్రలతో ప్రజల మనస్సుల్లో దేవుడుగా స్థానం
ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం రాజకీయ పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో సంచలనం..
నేషనల్ ఫ్రంట్ రాజకీయాల్లో ఎన్టీర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర
యావత్ దేశంలో ఎక్కడ లేని విధంగా పేద వారికి కేజీ రెండు రూపాయల కే కిలో బియ్యం పదకంతో ఆహార భద్రత
రైతాంగం కోసం భూమి శిస్తు రద్దు.....
50 రూపాయలకే హార్స్ పవర్ కరెంట్......
ఆడవాళ్లకు ఆస్తిలో హక్కు..
మహిళల కోసం పద్మావతి యూనివర్సిటీ స్థాపన
గురుకుల విద్యా విధానం ప్రారంభం
ప్రజల కు అందుబాటులోకి పాలన ఉండేందుకు మండల వ్యవస్థ....
తెలంగాణలో కరణం వ్యవస్థ రద్దు..



ఎన్టీఆర్ ఓ సోషల్ రిఫార్మర్..
సోషల్ ఇంజినీర్
ప్రజల గుండె చప్పుడు తెలిసిన హ్యూమనిస్ట్..
అధికారం లో ఉండి పేదల కోసం ఆలోచించే కమ్యునిస్ట్..
సూర్య చంద్రులు ఉన్నంత కాలం ఎన్టీఆర్ చరిత్ర అజరామరం..
ఆ మహనీయుని 29 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తూ..